




# తొలి సమయం

దిన పత్రిక

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 200 సోమవారం 28-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## ఎరువుల కొరత సృష్టిస్తున్న కాంగ్రెస్

**మంత్రుల అండతో బ్లాక్‌కు తరలిస్తున్న నాయకులు : రాంచందర్‌రావు**



గద్వాల, జూలై 27: 'కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువుల కొరతను సృష్టిస్తోంది. మంత్రుల అండతో నాయకులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 9 లక్షల టన్నుల యూరియా అడిగితే కేంద్రం 12 లక్షల టన్నులకుపైగా కేటాయించింది. అయినా రైతులు ఎందుకు ఎరువుల దుకాణాల ముందు బారులు తీరుతున్నారు. ఎరువుల కొరతపై వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా ఖమ్మంలోనే చర్చించేందుకు సిద్ధం' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సవాల్ చేశారు. ఆదివారం జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో పర్యటించిన ఆయన.. కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతులకు సాగు నీరు, పెట్టుబడి సహాయం, ఎరువులను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రధాని మోదీ హయాంలో రైతులకు అవసరమైనన్ని ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని ఎరువుల కొరత తెలంగాణలోనే ఎందుకు ఉందని ప్రభుత్వాన్ని నిలదీశారు. నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉయ్యాలవాడ గురుకుల పాఠశాల విద్యార్థినులను రాంచందర్‌రావు పరామర్శించారు. ఆయన వెంట ఎంపీ డీకే అరుణ ఉన్నారు.

# ఉగ్రవాదులకు ఎక్కడా సురక్షిత చోటు లేదు

**ఆపరేషన్ సిందూర్ నిరూపించింది.. దేశవ్యాప్తంగా కొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది**

**- చోళుల కాలం స్వర్ణయుగం - ప్రజాస్వామ్య పాలన వారిదే: మోదీ**



**చెన్నై, జూలై 27 :** "మన సార్వభౌమాధికారంపై దాడి జరిగితే భారత్ ఎలా స్పందిస్తుందో ఆపరేషన్ సిందూర్ ఈ ప్రపంచానికి చూపింది. దేశవ్యాప్తంగా కొత్త మేల్కొలుపు, కొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులు, శత్రువులకు ఎక్కడా సురక్షితమైన చోటు లేదని నిరూపించింది" అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడు పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన అరియలూరు జిల్లా గంగైకొండ చోళపురంలోని బృహదీశ్వరాలయ ప్రాంగణంలో నిర్వహించిన మొదటి రాజేంద్ర చోళుడి ఆడి తిరువాదిరై (ఆషాఢ ఆరుద్ర) జయంత్యుత్సవాలు, బృహదీశ్వరాలయ శంకుస్థాపన సహస్ర వార్షికోత్సవాలు, రాజేంద్రచోళుడు ఆగ్నేయాసియా దేశాలపై జరిపిన దండయాత్ర సహస్ర వార్షికోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడు తూ.. చోళులు సైనిక సంపత్తిలో కొత్త పద్ధతులు, కొత్త రకం ఆయుధాలను ఉపయోగించేవారని, ఆ రీతిలోనే ప్రస్తుతం తమ ప్రభుత్వం కూడా ఆయుధాలను స్వయంగా తయారుచేసి శత్రువులను మట్టుబెట్టేందుకు ఉపయోగిస్తుందని చెప్పారు. చోళచక్రవర్తుల పరిపాలన భారతదేశపు స్వర్ణయుగాలలో ఒకటని, ప్రజాస్వామ్యానికి జన్మనిచ్చింది చోళరాజులేనని అన్నారు. ప్రజాస్వామ్యం అంటేనే బ్రిటన్ మాగ్నా కార్టా గురించి మాట్లాడుతుంటారని, వాస్తవానికి అంతకుముందే చోళసామ్రాజ్యంలో 'కుడ వోలై' పద్ధతి (కుండలో అభ్యర్థుల పేర్లున్న తాటి ఆకుల్లో ఒకదాన్ని తీయడం)లో ప్రజాస్వామ్యం వెల్లివిరిసిందని చెప్పారు. బృహదీశ్వరుడి పాదాల వద్ద కూర్చునే భాగ్యం తనకు లభించిందని, ఆ సందర్భంగా 140 కోట్ల మంది భారతీయుల సంక్షేమం కోసం, దేశ పురోగతి కోసం ప్రార్థించానని చెప్పారు. ఇతర దేశాల నుంచి బంగారం, వెండి తీసుకొచ్చిన చాలామంది రాజులు గురించి మనకు తెలుసని, అయితే రాజేంద్రచోళుడు మాత్రం గంగాజలాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. బృహదీశ్వరాలయ సందర్శనకు వచ్చిన తాను కూడా కాశీ నుంచి గంగాజలాన్ని ఆవుడయార్ (పరమేశ్వరుడికి)కు సమర్పించేందుకు తీసుకురావడం అదృష్టంగా భావిస్తున్నాన ని ఆయన చెప్పారు. కాగా, రాజేంద్ర చోళుడిని భావితరాలవారు స్మరించుకునే ఆ చక్రవర్తి రూపం ఉన్న ప్రత్యేక నాణేన్ని ప్రధాని మోదీ ఆవిష్కరించారు.

## బీజేపీలోకి వచ్చేందుకు ప్రయత్నించడం లేదు

**నా రాజీనామా ఆమోదంలో పెద్ద కుట్ర: ఎమ్మెల్యే రాజాసింగ్**



హైదరాబాద్ సిటీ, జూలై 27 : తాను మళ్లీ బీజేపీలోకి రావడానికి ప్రయత్నిస్తున్నానని, అమిత్ షా తనకు ఫోన్ చేశారని జరుగుతున్న ప్రచారం నిజం కాదని ఎమ్మెల్యే రాజాసింగ్ స్పష్టం చేశారు. తన రాజీనామాను అధిష్ఠానం ఆమోదించడంలో పెద్ద కుట్ర జరిగిందన్నారు. కొంత మంది దొరలు తన గురించి తప్పుడు సమాచారాన్ని ఢిల్లీ పెద్దలకు పంపారని ఆరోపించారు. తెలంగాణ పార్టీలో జరుగుతున్న పరిణామాలు, బీజేపీకి ఎవరి వల్ల నష్టం జరిగిందో కేంద్రం పెద్దల దృష్టికి తీసుకువెళ్లాలని అనుకుంటున్నానని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మంచి రైటర్ అని.. తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావాలంటే ఫైటర్ కావాలని రాజాసింగ్ పేర్కొన్నారు. తాను పదకొండేళ్లుగా పార్టీలో ఉన్నానని, మూడోసారి గెలిచినప్పటికీ మొదట ఎక్కడ ఉన్నానో ఇప్పుడూ అక్కడే ఉన్నానని తెలిపారు. చాలా బాధతో పార్టీని వీడానని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ పరిస్థితిపై అధిష్ఠానం ఐబీతో నివేదిక తెప్పించుకోవాల్సిన అవసరముందన్నారు.

# స్థానిక ఎన్నికలు.. బీసీ రిజర్వేషన్లు

## నేటి మంత్రివర్గ సమావేశంలో కీలక చర్చ



**ఆర్డినెన్స్ గవర్నర్ దగ్గర.. బిల్లులు కేంద్రం వద్ద..**

**ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించి నిర్ణయం?**


**కులగణన, రేషన్‌కార్డుల పంపిణీ, యూరియా నిల్వలు, సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష**

**కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక అందితే దానిపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చ**

**ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపే అవకాశం!**

**హైదరాబాద్, జూలై 27:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ.. దీనికి ముడిపడి ఉన్న 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సోమవారం మంత్రివర్గ భేటీలో కీలక చర్చ జరగనుంది. బీసీ రిజర్వేషన్ల పెంపునకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 సెక్షన్ 285(ఎ)ను సవరిస్తూ గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్ రాజ్‌భవన్‌లోనే ఉంది. అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపిన బీసీ బిల్లులపై ఏ నిర్ణయమూ వెలువడలేదు. మరోవైపు రిజర్వేషన్ల ఖరారుపై హైకోర్టు ఇచ్చిన గడువు పూర్తయింది. ఏడాదిన్నరకు పైగా స్థానిక ఎన్నికలు జరగక కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. వీటన్నింటి నేపథ్యంలో ఎలా ముందుకెళ్లాలనే దానిపై మంత్రివర్గం చర్చించనున్నట్టు తెలిసింది. రిజర్వేషన్ల విషయంలో జాప్యం జరుగుతుండటంతో.. ఎన్నికల నిర్వహణకు సంబంధించి కీలక నిర్ణయమేదైనా తీసుకునే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఇక కులగణనపై అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వతంత్ర నిపుణుల కమిటీ.. ఇటీవలే ప్రభుత్వానికి నివేదిక అందించింది. దీనిపై మంత్రివర్గ భేటీలో చర్చించి.. నివేదికలోని వివరాలను వెల్లడించే అవకాశం ఉందని తెలిసింది. ఈ అధ్యయనంలో వెల్లడైన వివరాలు, కులాల వారీగా ఇచ్చిన ర్యాంకులను బట్టి ఏయే చర్యలు తీసుకోవాలనేదానిపైనా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం. పలు ప్రభుత్వ శాఖల్లో కొన్ని పోస్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉందని తెలిసింది. ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా కొరత నెలకొందని, తగినంత సరఫరా చేయడం లేదని ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తున్నాయి. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అవసరానికి తగిన మేర యూరియా ఇవ్వడంలేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. ఈ క్రమంలో అసలు రాష్ట్రానికి ఖరీఫ్, యాసంగి సీజన్లలో ఎంతెంత యూరియా అవసరం? ప్రస్తుత ఖరీఫకు కేంద్రం ఎంత కేటాయించింది? ఇప్పటివ రకు ఎంత సరఫరా చేసింది? యూరియా నిల్వల విషయంలో తీసుకోవాల్సిన చర్యలేమిటన్న అంశాలపై మంత్రివర్గం సమీక్షించనున్నట్టు సమాచారం. సాగునీటి ప్రాజెక్టు లు, సీతారామ ప్రాజెక్టు సవరించిన అంచనాలపై చర్చించనున్నట్టు తెలిసింది. మంత్రివర్గ భేటీకి ముం దే నివేదిక అందితే దానిపైనా లోతుగా చర్చించనున్నట్టు తెలి సింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా వానలు, జలాశయాల్లో నీటి నిల్వ, కొత్త రేషన్‌కార్డులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ అనుసంధా నం, మైనింగ్ శాఖలో కీలకమైన సీనరేజీ చార్జీల్లో పలు మా ర్పులు, అధునాతన గోశాలల నిర్మాణంపై మంత్రివర్గంలో సమీక్షించనున్నారు. పటాన్‌చెరు సిగాచి పరిశ్రమ ప్రమా దంపై విచారణ కమిటీ తాజాగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని, దానిపై చర్చించే అవకాశం ఉందని తెలిసింది.

## సీఎం రమేశ్ చెప్పేవన్నీ అబద్ధాలే: జగదీశ్ రెడ్డి



హైదరాబాద్, జూలై 27 బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తామని సీఎం రమేశ్‌ను కలిసి దేవురించాల్సిన అవసరం తమకు లేదని, బీజేపీ పెద్దలతో మాట్లాడేంత సీన్ ఆయనకు ఉందా? అని మాజీ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. సీఎం రమేశ్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, బ్రోకర్లు మాట్లాడితే పట్టించుకోవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. బీజేపీ తెలంగాణకు పనికొచ్చే పార్టీ కాదని, ఇక్కడ టీడీపీ, బీజేపీ కలిసి పోటీ చేస్తే.. బీఆర్ఎస్ ఎందుకు కలుస్తుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలముందు బీజేపీతో పొత్తు పెట్టుకుందామంటేనే.. కేసీఆర్ ఒప్పుకోలేదని, ప్రాణంపోయినా ఆ పార్టీతో పొత్తు ఉండదని తమతో చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో జైపాల్‌రెడ్డి ఎన్నడూ పాల్గొనలేదని, రేవంత్‌వ్యాఖ్యలు శుద్ధ అబద్ధాలని పేర్కొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిది అవివేకం

**రాష్ట్రానికి యూరియా కేటాయింపులు 9.80 లక్షల టన్నులే**

**ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నారు: తుమ్మల**



హైదరాబాద్/కొత్తగూడెం, జూలై 27 : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రానికి 9.80లక్షల టన్నుల యూరియానే కేంద్రం కేటాయించగా.. 12లక్షల టన్నులు సరఫరా చేశారని చెప్పడం విడ్డూరంగా ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అవివేకానికి ఈ వ్యాఖ్యలే నిదర్శనమని అన్నారు. ఓ జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి.. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదారి పట్టించడం మానుకోవాలని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రానికి కావాల్సినంత యూరియాను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు నెలాఖరులోగా 3 లక్షల టన్నుల యూరియాను కేటాయించాలని కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాకు గతంలోనే లేఖ రాశామని గుర్తు చేశారు.



## టీమిండియా అద్భుత పోరాటం

**శతక్కొట్టిన గిల్, జడేజా, సుందర్**

**ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు డ్రా**

బౌలింగ్‌కు సహకరిస్తున్న పిచ్. దీనికి తోడు సున్నాకే రెండు వికెట్లు ఫట్. ఈనేపథ్యంలో టీమిండియా గెలుపు కాదు కదా.. కనీసం డ్రా కూడా అసాధ్యమేనేమో అనిపించింది. కానీ పోరాడితే పోయేదేముందనే కసితో బరిలోకి దిగిన టీమిండియా అబ్బురపరిచింది. కెప్టెన్ గిల్ తన అసాధారణ ఆటతీరుతో సిరీసలో నాలుగో శతకం సాధించగా, రాహుల్ క్లాస్ ఇన్నింగ్స్ సెంచరీ సమీపంలో నిలిచింది. ఇక జడేజా-సుందర్‌లు రెండు సెషన్ల పాటు నిలిచి అజేయ సెంచరీలతో ఓటమి నుంచి కాపాడారు. వీరి పోరాటంతో మ్యాచ్ గ్రేట్ ఎస్కేప్ రీతిలో చరిత్రాత్మక డ్రాగా ముగిసింది. దీంతో తమదే విజయమనే ధీమాలో ఉన్న ఇంగ్లండ్‌కు దిమ్మ తిరిగింది. ఈ అలుపెరుగని పోరాటంతో యువ కెప్టెన్ గిల్ ఆధ్వర్యంలోని నయా భారత్‌ను తక్కువ అంచనా వేయరాదని ప్రత్యర్థి జట్లకు చాటి చెప్పింది.

# యూరియా బాధ్యత ప్రభుత్వానిదే..



**రైతులు ఆందోళన చెందవద్దు: భట్టి**

**అభివృద్ధికి మోడల్‌గా ఉమ్మడి ఖమ్మం జిల్లాను తీర్చిదిద్దాలి: మంత్రి తుమ్మల**

**ఆగస్టు 15 లోగా ఇందిరమ్మ డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ: మంత్రి పొంగులేటి**

**కొత్తగూడెం, జూలై 27:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం చారిత్రాత్మకమైందన్నారు. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అమలవుతున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటీ సీఎంతోపాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రెండు జిల్లాల కలెక్టర్‌లు దురిశెట్టి అనుదీప్, జితేష్ పాటిల్ సమీక్షించారు. 2 జిల్లాలో వర్షాభావం, గోదావరికి వరదలు వస్తే తీసుకోవాల్సిన చర్యలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. కలెక్టర్లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. చారిత్రాత్మక 'ఇందిరమ్మ ఇల్లు' పథకంలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. రైతులకు సరిపడా యూరియా, ఎరువులు సరఫరా చేసే బాధ్యత సర్కారుదేనని రైతులు ఆందోళన చెందొద్దన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా తక్కువ ఉన్నదని జరుగుతున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అభివృద్ధికి మోడల్‌గా ఉమ్మడి ఖమ్మం జిల్లాను తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో పలు ప్రాంతాలు వర్షాలు, వరదల వల్ల.. ముఖ్యంగా భద్రాచలం వద్ద గోదావరి నదీ ప్రవాహంతో ముంపునకు గురవుతుందన్న తుమ్మల.. ఇటువంటప్పుడు అవాంఛనీయ ఘటనలు జరక్కుండా ఆస్తి, ప్రాణ నష్టం జరక్కుండా అధికార యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు 15 నాటికి ఇందిరమ్మ డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని, ఆగస్టులో శ్రావణ మాసం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూశాఖలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఘనంగా మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి

**- కలలు కనండి వాటిని నిజం చేసుకోండి అనే కలాం సందేశాన్ని గుర్తు చేస్తూ**

**-, నివాళ్లు అర్పించిన ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం.**



**తొలి సమయం, ఇనుగుర్తి జులై 27:** ఇనుగుర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతదేశపు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి ఘనంగా జరిగింది. కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు పప్పుల వెంకన్న(108) మాట్లాడుతూ..ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ శాస్త్రవేత్తగా భారత దేశానికి ఎనలేని సేవలు చేశారు అన్నారు.అతని పూర్తిపేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ అన్నారు దేశ పౌరులకు కలలు కనండి వాటిని నిజం చేసుకోండి అని హితబోధ చేసి దేశ పౌరులకు స్ఫూర్తి గా నిలిచారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘము ప్రధాన కార్యదర్శి మంకాళి సలీమ్. సంఘము సీనియర్ నాయకులు దార్ల రామూర్తి, బేతమల్ల చంద్రయ్య, గుజ్జునూరి బాబురావు,పప్పుల వెంకన్న,గండు నాగన్న, పింగిలి శ్రీనివాస్, జాటోత్ హరిచందు, చిన్నాల కట్టయ్య,పోలోజు వెంకటేశ్వర్లు, సాయిలు, ఎలామాద్రి ప్రభాకర్,దేవుళ్ళపల్లి మధు,బేతమల్ల మధు పసునూరి జంపయ్య మరియు యువజన సంఘము బాధ్యులు పాల్గొన్నారు.

# సాగరుల అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటు

## ఎమ్మెల్యే మేఘారెడ్డి




**తొలి సమయం వనపర్తి జులై 27**
సాగరుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా తోడ్పాటునుఅందిస్తానని వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుఇటీవల జరిగిన సగరుల జిల్లా కమిటీ ఎన్నికలలో నూతన ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమానికి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు ముందుగా జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ తో పాటు కమిటీ సభ్యులను వారు పుష్పగుచ్చాలతో శాలువాలతో సన్మానించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వనపర్తి నియోజకవర్గం లో సగరులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని జిల్లా గ్రంథాలయ అధ్యక్షునిగా గోవర్ధన సాగర్ నీ, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చీర్ల చందర్ ని, పలువురు కౌన్సిలర్లను, నాయకులకు సముచిత స్థానాలు కల్పించి గౌరవిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారునాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సగరులకు దక్కిందని, అలాగే నేడు తిరిగి ఆ గౌరవం సగరు లందరూ పొందుతున్నారని ఎమ్మెల్యే అన్నారుగడిచిన పదేళ్ల టిఆర్ఎస్ కాలంలో సగరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన పేర్కొన్నారులి రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో అన్ని కులాలకు సంబంధించిన ఇబ్బందులను నేరుగా చూశారని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నేడు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కులగనన ప్రాతిపదికన సగరులకు దక్కాల్సిన అన్ని రకాల పదవులు దక్కుతాయని ఆయన అన్నారులివనపర్తి నియోజకవర్గం పరిధిలోని సగరుల సమస్యలను తాను పూర్తిస్థా యిలో పరిష్కరిస్తానని, కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు వనపర్తి మినీ ట్యాంక్ బండ్ నల్లచెరువు కట్టపై సగరుడి విగ్రహావిష్కరణ చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారుమెడికల్ కళాశాల నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాల అందిస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారుఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ ,వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యం సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు సాగర్, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్,రాష్ట్ర సగర సంగం అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సాగర్, రాష్ట్ర సగర సంగం ముఖ్య సలహాదారుడు ఆర్పి ఆంజనేయులు సాగర్, యాదాద్రి సగర సంగం అధ్యక్షులు కెపి రాములు సాగర్, యాదాద్రి సంఘం గౌరవ అధ్యక్షులు బంగారు నరసింహ సాగర్, సగర సంగం మాజీ కార్పొరేటర్ దేవరకద్ర బాలన్న సాగర్, రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, యాదాద్రి సంఘం ఉపాధ్యక్షులు పల్లె సత్యనారాయణ, రాష్ట్ర సగర సంఘం సముక్త కార్యదర్శి విష్ణు సాగర్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంగం అధ్యక్షులు రవి సాగర, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఆవుల వెంకట్ రాములు సగర, వనపర్తి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజ సగర, జిల్లా ఉద్యోగుల సంఘం వేముల రాములు సగర, రాష్ట్ర శారదగా మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి సాగర్, వనపర్తి పట్టణ సాగర సంఘం అధ్యక్షులు చీర్ల గోవర్ధన్ సాగర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ సాగర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, పాన్గల్ మండల్ టిఆర్ఎస్ అధ్యక్షులు వీరాసాగర్, తదితరులు సాగర్ లు పాల్గొన్నారు...

# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం

**సమస్యల పరిష్కారంలో ఇంకా జాప్యం తగదు -దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**




**తొలి సమయం వనపర్తి జిల్లా జూలై 27**
జర్నలిస్టుల పట్ల పాలకులు తీవ్రమైన వివక్షను చూపుతున్నారని,ఈ వైఖరిని జర్నలిస్టులు ఐక్యంగా ప్రతిఘటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో రాష్ట్రవ్యాపితంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుస్తున్నా...జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని నాగులపల్లి రోడ్ లో గల స్వదేశీ కంట్రీ సైడ్ రిసార్ట్స్ లో టీడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ డివిజన్ సమావేశం, టీయూడబ్ల్యూజే-143 యూనియన్ నాయకుల చేరిక కార్యక్రమం జరిగింది. మహాసభ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల చైతన్య యాత్ర చేస్తామని, ప్రజల మద్దతు కోరతామని ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా అన్యాయం చేసిందని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగ పడాల్సిన మీడియా అకాడమీని ఒక యూనియన్ కు తమ జేబు సంస్థగా మార్చుకున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందో, ఏం మేలు చేశారో పాలకులు, ఆ రెండు జర్నలిస్టు సంఘాలు చెప్పాలని అన్నారు. చెట్టుపేరు చెప్పికాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తున్నారని, జర్నలి స్టులకు అన్ని విధాలా అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇండ్ల స్థలాల విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయమే ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతుందని రాష్ట్రంలో చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలన్న నిబంధనను పాలకులు తుంగలో తొక్కి దొడ్డిదారిన పైరవీలకు ప్రాధాన్యమిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయ కుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని గుర్తించిన జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలకు సిద్ధమవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్ లు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు .విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జర్నలిస్టులు పాలకులకు ఊడిగం చేయాల్సిన అవసరం లేదని, ప్రజల పక్షాన నిలిచి ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులకు అండగా ఉంటుందని, సభ్యులందరు సమిష్టిగా ఉండాలని అన్నారు. ఫెడరేషన్ షాద్ నగర్ అధ్యక్షుడు రఘు నందన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ,కార్యదర్శి సైదులు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు యర్రమిల్లి రామారావు, దేవేందర్, జిల్లా నాయకులు రఘుపతి రెడ్డి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.ఫెడరేషన్ లో చేరిన కేపీ, వందమంది జర్నలిస్టులుఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే-143 రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా (కేపీ)తో పాటు వివిధ పత్రికలు, న్యూస్ ఛానళ్ళకు చెందిన దాదాపు వందమంది జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. వీరందరికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు. ఫెడరేషన్లో చేరిన జర్నలిస్టులను ఆయన అభినందించారు.

## మిస్సైల్ మాన్ భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను మననం చేసుకున్నారు

**వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**



**తొలి సమయం వనపర్తి జులై 27**
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ గా పనిచేసిన ఆయన భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచారని గుర్తు చేశారులిబి1998లో భారతదేశ పోఖ్రాన్- అణు పరీక్షలలో సాంకేతికత పరంగా కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు2015 జూలై 27 న, షిల్లాంగ్‌లోనీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో ఉపన్యసిస్తున్న సమయంలో కలాం గారు గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన గుర్తుకు చేసుకున్నారు

## నిశ్చితార్థం వేడుకకు హాజరైన ఎమ్మెల్యే



**తొలి సమయం వనపర్తి జులై 27**
వనపర్తి పట్టణం సితార గ్రాండ్ లో ఆదివారం నిర్వహించిన నాయికంటి నరసింహ శర్మ కూతురు పరిమళ నిశ్చితార్ధ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన నూతన జంటను ఆశీర్వదించారుకార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్లచందర్, పట్టణ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వైద్య సేవకు మించిన సేవ లేదు

**ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**తొలి సమయం వనపర్తి జిల్లా 27**
సమాజంలో వైద్య సేవలు ఎంతో గొప్పవని ఆపత్కాలంలో వైద్య సేవలు అందించే వైద్యులు భగవంతునితో సమానమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు వనపర్తి పట్టణంలో పాతబస్టాండ్ ఎదురుగా వైద్యుడు వివేక్ నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ట్రోలివర్, ఎండోస్కోపీ, వైద్యశాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వైద్యశాలలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన సూచించారువైద్యాన్ని వ్యాపారంగా మార్చకూడదని బాధితులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఆయన సూచించారుకార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్లచందర్, పట్టణ ప్రముక వైద్యులు పగిడాల శ్రీనివాస్ ,మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## యువత ఉద్యోగ కల్పనతో పాటు స్వయం ఉపాధి పై దృష్టి సారించాలి

**వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**




**తొలి సమయం వనపర్తి జులై 27**
నిరుద్యోగ యువత ప్రభుత్వ పరమైన ఉద్యోగ కల్పన పై దృష్టి సారి స్తూనే స్వయం ఉపాధి రంగంలో రాణించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు ఆదివారం వనపర్తి పట్టణం కొత్త బస్టాండ్ వెనకాల బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుమార్ ఏర్పాటు చేసుకున్న మేకప్ స్టూడియో, స్టోర్ రూంను ఆయన ప్రారంభించారుకార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మేధాభారతి, అవిశ్వాలకు అభినందనల

## అక్క చెల్లెళ్ళు కళారంగంలో రానించడం గర్వకారణం

### నేషనల్ హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు మంగళం పెల్లి హుస్సేన్



**తొలి సమయం హైదరాబాద్ డిస్క్ జూలై 27 :** మేధా భారతి మరియు అవిశ్వాలను నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ అభినందించారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఆఫ్ ఇండియా లీగల్ అడ్వైజర్ హైకోర్టు అడ్వకేట్ వేల్పూరి వంశీకృష్ణ కూతురు మేధా భారతి ఇటీవల బెంగళూరు నుంచి తిరిగి హైదరాబాద్ కు చేరుకున్న సందర్భంగా వారి నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి సన్మానం చేశారు, ఈ సందర్భంగా మంగళంపల్లి హుస్సేన్ మాట్లాడుతూ.. భారతీయ సంప్రదాయ ఆంధ్ర నాట్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మేధా భారతి సాధించింది అన్నారు, యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్ అవిశ్వా సాధించింది అన్నారు అవిశ్వా అనేక కళావేదికలలో అవార్డులు గోల్డ్ మెడల్ సిల్వర్ మెడల్ అందుకోవడం గొప్ప గర్వకారణం అన్నారు వీరిద్దరూ అక్కాచెల్లెళ్లు కావడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ వేల్పూరి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సహించేది లేదు సస్పెండ్ తప్పదు

### సమన్వయ వైద్యంతో ఆరోగ్యం క్షేమం - ప్రజా ప్రభుత్వం లో విద్య కు పెద్ద పీట

### డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

**తొలి సమయం పెబ్బేరు**


కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నియోజకవర్గంలో పెద్దపీట వేయడం జరుగుతుందని ఇలాంటి పరిస్థితుల్లో నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ బిసి వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థలో ఫుడ్ పాయిజన్ కావడం దురదృష్టకరమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు అన్నారు .ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి కళాశాల ను సందర్శించి అక్కడ పరిసరాలను సమస్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సుమారు 68 మంది విద్యార్థులకు అస్వస్థత కావడం జరిగిందని ఇందుకు బాధ్యులైన వారిపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవడంతో పాటు బాధ్యులను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఇక్కడ ఉన్నత అధికారులను ఆదేశించడం జరిగిందని విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించడంతో వైద్యులు మరియు జిల్లా వైద్యాధికారి ఆసుపత్రి సూపర్డెంట్ సమన్వ యంతో విద్యా ర్థులకు మెరుగైన వైద్యం అంది ంచడం వల్ల విద్యార్థులు



త్వరగా కోలుకోవడం జరిగిందని వారి సేవలను అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమయం దొరికినప్పుడు గురుకులాలను తనిఖీ చేస్తానని వంట ఏజెన్సీ లపై ప్రత్యేక నిఘాను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినంక హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను, మెస్ చార్జీలను పెంచి అండగా నిలిచిందని అన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు మానుకొని విద్యార్థుల మనోధైర్యాన్ని దెబ్బతీయొద్దని అన్నారు.కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి మండల్ %చీూఖ×% అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిమల్ల సందీప్, పెద్దమందడి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే

### వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి - ఆదివారం పట్టణంలో పలు శుభకార్యాలకు హాజరయ్యారు



**తొలి సమయం పెబ్బేరు**

వనపర్తి పట్టణంలోని దాచసులోచన కన్వెన్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన పెబ్బేరు పట్టణానికి చెందిన రెండో వార్డ్ కౌన్సిలర్ అక్కమ్మ కుమారుడి నిశ్చితార్థానికి వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి గార్లు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు2. వనపర్తి పట్టణం తిరుమలహిల్స్ నిర్వహించిన పెద్దమందడి ఐ సత్యా రెడ్డి గారి మనవరాలు తొట్లే కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి గారు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు3. అనంతరం కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన శ్రీనివాస్ కవితల కూతురు సాయి మౌర్య నిశ్చితార్థానికి హాజరై వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి గారు నూతన జంటను ఆశీర్వదించారూక ార్యక్రమంలో పెబ్బేరు పెద్దమందడి వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ పెద్దవంగర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**తొలి సమయం పెద్ద వంగర జులై 27**

పెద్దవంగర మండలంలోని సాయి గార్డెన్‌లో లయన్స్ క్లబ్ పెద్దవంగర శాఖ ఆధ్వర్యంలో మూడవ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డిహాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు..ఈ సందర్భంగా లయన్ తంగెళ్లపల్లి మల్లికార్జున చారి అధ్యక్షుడిగా, లయన్ రాపోలు శ్రీనివాస్ కార్యదర్శిగా, లయన్ యడవెల్లి మధుసూదన్ రెడ్డి కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీకి చెందిన ఇతర సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఝాన్సి రాజేందర్ రెడ్డి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.లయన్స్ క్లబ్‌లు గతంలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి గొప్ప సేవా ధ్యేయాన్ని చాటాయి. నూతన కమిటీ సైతం అదే బాటలో నడుచుకుంటూ ప్రజలకు





ఉపయుక్తమైన సేవా కార్యక్రమాలు చేపడతారని ఆశిస్తున్నాను. యువత సామాజిక సేవలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిస్తాను అని పేర్కొన్నారు..కార్యక్రమంలో పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, యువజన నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**తొలి సమయం పెబ్బేరు**

పెబ్బేరు పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో 2007బి08 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుని నేటికీ 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తరగతిలోని పూర్వ విద్యార్థులందరూ కలసి ఆదివారం పట్టణంలోని పిఎన్ఆర్ పంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు అందరూ కలుసుకొని మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసుకుని సరస్వతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మాన కార్యక్రమాలు, ఉపన్యాసాలు పూర్తిచేసుకుని 2007 నుండి జరిగినటువంటి అనుభవాలను జ్ఞాపకాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయులు అందరూ మిఠాయిలు తినిపించుకొని సంతోషాలను పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాన్ని సంతోషంగా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రవీందర్, రాధారాణి, బాలరాజు, సూర్య కర్ణ, రాఘవేందర్ గౌడ్ కుమార్ మురళి, రాజేష్ గౌడ్, పూర్వ విద్యార్థులు రాజశేఖర్, వీరారెడ్డి, సురేష్, శ్రావణ్, రఘు, బాలరాజు, అశోక్, రాజు, మంజుల, తులసి, గౌరీ, వరలక్ష్మి, అరుణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎలక్షన్ల సన్నాక సమావేశం

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు





**తొలి సమయం తొర్రూరు జూలై 27**

తొర్రూర్ మండలం పోలేపల్లి గ్రామంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం గ్రామ కో ఆర్డినేటర్ గంధం సతీష్ ఆధ్వర్యంలో పత్తేపురం ఎంపీటీసీ క్లస్టర్ కోఆర్డినేటర్ జాటోత్ రవి నాయక్ గారి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది ఇట్టి సమావేశంలో గ్రామంలోని పలు సమస్యలు మరియు పార్టీ బలోపేతంపై చర్చించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తండా సోమలింగం, తొర్రూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్, గ్రామ ప్రధాన కార్యదర్శి శివరాత్రి అంజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మరియు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగినది

## జ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలే మంత్రి పొన్నం



**తొలి సమయం వరంగల్ జూలై 27**

ముల్కనూరు ప్రజా గ్రంథాలయం, ముల్కనూరు సాహితీ పీఠం సంయుక్తంగా నిర్వహించిన కథోత్సవం2025లో జాతీయస్థాయి కథల పోటీల విజేతలకు, కోడూరి రాజయ్య స్మారక క్విజ్ విజేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, “గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలు. సమాజ నిర్మాణానికి ఇవి కీలకం” అని పేర్కొన్నారు. ప్రజా గ్రంథాలయాల అభివృద్ధికి రూ.12 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు.గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ 470 కథల ఎంపిక సాహితీ చైతన్యానికి నిదర్శనమన్నారు. సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ రెడ్డి, కవి అందెశ్రీ ఇతర అతిథులు ప్రసంగించారు.ఈ వేడుకలో పలువురు కవులు, రచయితలు, విద్యార్థులు, ముల్కనూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు నిరాధారమైన వార్తల జోలికి వెళ్ళకండి

## ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్




**ఖమ్మం, జూలై 27:**
జర్నలిస్టులు నిరాదారమైన వార్తల జోలికి వెళ్ళో ద్దని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని టీటీడిసీ కాన్ఫరెన్సర్ హాల్ లో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ)రాష్ట్ర కార్యవర్గ సమావేశం టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల మాట్లాడుతూ వార్త సేకరణలో ఎవరి ప్రయివసికి విఘాతం కల్గించరాధన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలపై ప్రభుత్వనికి విజ్ఞపణలు ఇచ్చామన్నారు. చిన్న పత్రికల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాము అన్నారు. అర్హతగల జర్నలిస్టులకు యాక్రిడిటేషన్ లు అందేలా చూడాలని టీ జే ఏ రాష్ట్ర అధ్యక్షులు కదిరి వెంకట రమణ రావు ప్రభుతాన్ని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై టీ జే ఏ ఎప్పటికప్పుడు స్పందిస్తుందన్నారు. జర్నలిస్ట రాయితీ జర్నలిస్టు రైల్వే పాస్ ల పునరుద్దరణకోసం కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెస్తున్నాం అని, ఇప్పటికే అనేక సార్లు కేంద్ర మంత్రులు, ఎంపీల దృష్టికి తీసుకెళ్లినట్లు జాతీయ జర్నలిస్ట్ సంఘం(ఎన్ యూ జే(ఐ). ఉపాధ్యక్షులు ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్ అన్నారు. రాజకీయ వార్తలు రాసేటప్పుడు అలోచించి రాయాలని, అలాగే పని చేసే పత్రికలకు కేంద్ర ప్రభుత్వ అనుమతి(ఆర్ఎన్ఐ)పీఆర్ ఐ లాంటి అనుమతులు ఉన్నాయా లేదా చూసుకోవాలన్నారు. అక్రిడిటేషన్ వున్నవారే జర్నలి స్టులు అనుకోవద్దు, కేంద్ర ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న అన్ని పత్రికల యాజమాన్యాలు, ఎడిటర్ లు ఇచ్చిన గుర్తింపు కార్డు వున్నవారు కూడా జర్నలిస్టులే అని అన్నారు. సమాజంలో బాధ్యతగా వ్యవహరిస్తూ... ప్రజా సమస్యలపై పోరు చేసే ప్రతీ జర్నలిస్ట్ కు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రిడిటేషన్ జిల్లా కమిటీలతో పాటు, జర్నలిస్టులకు సంబంధించిన ప్రతీ కమిటీలో టీ జే ఏ ను వేయాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేసారు. జర్నలిస్టులపై దాడులు సరైంది కాదన్నారు. ప్రభుత్వలు ఈ విషయంలో కఠిన చట్టాలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై 9తీర్మాణాలు చేసి ఏమోదించారు. సమావేశంలో టీ జే ఏ రాష్ట్ర కార్యదర్శి ఎం ఆర్. గౌరీ, ఉపాధ్యక్షులు ఖాసీమ్, కార్యక్రమం నిర్వాహక కార్యద ర్శులు ఖలీల్ హమ్మద్, నసీర్ ఖాద్రి, కోశాధికారి మహమ్మద్ మహమూద్ అలీ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగస్వామితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

**సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారిని డప్పు సప్పులతో ఘనస్వాగతం పలికిన టీచర్స్ కాలనీ సభ్యులు**

**నేను సైతం లో భాగంగా ప్రతి ఇంటికి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**దశలవారీగా పలు కాలనీలను నిధులు తీసుకొచ్చి అభివృద్ధిని చేస్తా, ప్రతిపక్షాల చేసే అసత్య ప్రచారాలు, ఆరోపణలు నమ్మొద్దన్నారు**

**కాలనీ ప్రజలందరూ పోలీస్ అధికారులకు సహకరించాలని కోరిన ఎమ్మెల్యే నాగరాజు**



**హన్మకొండ,జూలై 27:**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధి లోని టీచర్స్ కాలనీ లో అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ 30 సీసీ కెమెరాలను నేడు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు... తొలుత ఎమ్మెల్యే నాగరాజు గారిని టీచర్స్ కాలనీవాసులు డప్పు సప్పులతో మంగళ హారుతులతో ఘన స్వాగతం పలికారు.... అనంతరం టీచర్స్ కాలనీవాసులు ఎమ్మెల్యే నాగరాజు గారిని , ఏసిబి వెంకటేష్ , స్థానిక సిఐ రమేష్, ఎస్ఐ కృష్ణవేణి గార్లను శాలువాతో సత్కరించారు. తదనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దూలం అనిల్ గౌడ్, కాలనీ సభ్యులను ఎమ్మెల్యే నాగరాజు గారు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ ఈ సి.సి కెమెరాలు ప్రజల భద్రత, నేర నియంత్రతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే నాగరాజు గారు పేర్కొన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ లతో సమానం అని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాల నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ కోసం మా పోలీస్ స్టేషన్లో 24 గంటలు సీసీ కెమెరాలతో ఈ నిత్యం నిగు వ్యవస్థలో ఉంటుందని అనుమానిత కార్యకలాపాలను పాల్పడ్డ వారిని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ సీసీ కెమెరాలు ఎవరైనా ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అలాగే సీసీ కెమెరాలు ఎవరి ఇంటి వద్ద ఉంటే వారు దాన్ని సంరక్షించేందుకు కృషి చేయాలని ఏదైనా సమస్య ఉన్న స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలన్నారు. అలాగే కాలనీలోని పిల్లలు మాదకద్రవ్యాలకు గంజాయి దూరంగా ఉండాలన్నారు. గంజాయి సేవిస్తూ ఎవరైనా మీ చుట్టుపక్కల కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డా 18 నెలల కాలంలోనే దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించారన్నారు. మరిన్ని ఉద్యోగాలు త్వరలోనే నోటిఫికేషన్స్ వస్తాయి అన్నారు. అలాగే గత ప్రభుత్వం టీచర్ ఉద్యోగుల ఉసురు పోసుకొని 317 తీసుకువచ్చి నానా ఇబ్బందులకు గురిచేశారు అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి అసెంబ్లీలోనే 317 జీవోను రద్దుచేసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరగా వెంటనే స్పందించి వారికి తగ్గట్టు పరిష్కారం చేశారన్నారు. చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పంతో గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారు వరంగల్ నగర అభివృద్ధి, వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ డివిజన్ కి మామునూర్ ఎయిర్పోర్ట్ తో అభివృద్ధిలో చాలామందికి వెళుతున్నాను నేను పుట్టి పెరిగిన ఈ గడ్డకు అభివృద్ధి చేస్తాను అన్నారు. మీకు ఏ సమస్యలు ఉన్నాయని నా వద్దకు వచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ప్రతిపక్షాలు చెప్పే అసత్యాలను, అబద్దాలను నమ్మి మోసపోవద్దు కేవలం ఈ డివిజన్ కు ఇప్పటికే ఈ డివిజన్ కి 1 కోటి 40 లక్షల రూపాయలు నిధులు కేటాయించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయించాము. టీచర్స్ కాలనీకి సుమారు 18లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే చేయబోతున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ మామునూర్ ఏసిబి వెంకటేష్ , స్థానిక మామునూర్ సిఐ రమేష్, ఎస్ఐ కృష్ణవేణి, స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ - విక్టర్, స్థానిక కాలనీ అధ్యక్షుడు దూలం అనిల్ గౌడ్, తో పాటు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు..

# పథకాల అమలుపై సమీక్ష

## పాల్వంచలో డిప్యూటీ సీఎం,మంత్రులు సమావేశం



**ఖమ్మం జూలై 27:**
పాల్వంచ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై ఆదివారం పాల్వంచలోని ఐడిఓసి భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీలు పోరిక బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.సమావేశంలో జిల్లాలో కురుస్తున్న వర్షాల పరిస్థితి, ముంపు ప్రాంతాల్లో తలెత్తుతున్న సమస్యలు, సీజనల్ వ్యాధుల వ్యాప్తి, రైతులకు ఎరువుల లభ్యత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, అభివృద్ధి పనుల నాణ్యత, రేషన్ కార్డుల పంపిణీ, వివిధ సంక్షేమ పథకాల అమలు తీరుపై సమగ్రంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. గతేడాది మాదిరిగా ముంపు పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో తాత్కాలిక నివాస శిబిరాలను సిద్ధం చేయాలని సూచించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థల పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య శాఖ ముందుగానే సన్నద్ధంగా ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాలు, వైద్య సిబ్బంది, అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇసుక సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. అభివృద్ధి పనులు నాణ్యతతో పాటు నిర్దేశిత గడువుల్లో పూర్తి కావాలని, రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని మంత్రి అన్నారు.

# సిహెచ్సి ఆస్పత్రిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**తొలి సమయం హనుమకొండ 27**
కమలాపూర్ మండల సిహెచ్సి ఆసుపత్రిని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, రికార్డులు పరిశీలించిన ఆయన, వైద్యుల సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. పేషెంట్లను కలిసి సేవల గురించి సమాచారం పొందారు. మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

**తహసీల్దార్ కార్యాలయ సందర్శన**
అదనపు కలెక్టర్ కమలాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని కూడా సందర్శించి భూభారతి దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను పరిశీలించారు.

# విలువలతో కూడిన జర్నలిజమే సమాజానికి అవసరం

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి



**తొలి సమయం వరంగల్ జూలై 27**
పాత్రికేయులు నైతిక విలువలు పాటిస్తూ సమాజంపై ప్రభావం కలిగించే జర్నలిజం చేయాలని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉర్స్ కరీమాబాద్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న రెండు రోజుల శిక్షణా తరగతుల ప్రారంభంలో ఆయన ప్రసంగించారు. “నైతిక నియమాలు %-% మీడియా చట్టాలు” అంశంపై మాట్లాడారు. డిజిటల్ యుగంలో జర్నలిస్టులకు నైపుణ్యం, ఫ్యాక్ట్ చెక్, టెక్నాలజీపై అవగాహన అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేఎస్ శ్రీనివాస్, చిల్ల మల్లేశం, దిలీప్ రెడ్డి తదితరులు ప్రసంగించి విలువైన అంశాలు వివరణాత్మకంగా వివరించారు. మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, టీయూడబ్ల్యూజే నేతలు, స్థానిక పాత్రికేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ ఓబీసీ మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ



**తొలి సమయం వరంగల్ జూలై 27**
హైదరాబాద్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆదివారం జాతీయ ఓబీసీ 10వ మహాసభ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం ఆయన బంజారాహిల్స్ క్యాంప్ కార్యాలయంలో జరిగింది. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, చిన్న శ్రీశైలం యాదవ్, ఉప్పల వెంకటరమణ, శేషగిరిరావు, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.‘బీపీ మండల్ డే” సందర్భంగా ఆగస్ట్ 7న గోవా శ్యామప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభకు ఎంపీ రవిచంద్రను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు.పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా “జై బీసీ”, “బీసీ ఐక్యత వర్ధిల్లాలి” అనే నినాదాలతో ఉద్వేగభరిత వాతావరణం నెలకొంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101